నేటి దినపత్రిక

# సూర్య

తూర్పు గోదావరి

మంగళవారం,8 మే 2018 8పేజీలు

## బాలకల లైంగిక దాడులపై నిరసించిన జెఎన్‌టియుకె



**కాకినాడ, మేజర్‌న్యూస్** : బాలకలు, మహిళలపై పెరుగుతున్న లైంగికదాడులను అరికట్టేందుకు ఆడబిడ్డకు రక్షగా నిలిచి కదులుదాం అనే నినాదం రాష్ట ప్రభుత్వం రాష్ట మంతటా చైతన్యర్యాలీలు నిర్వహించాలని పిలుపునివ్వగా ఆదేశానుసారం సోమవారం ఉదయం జెఎన్‌టియుకె ప్రాంగణంలో ర్యాలీను ప్రారంభించి భానుగుడి జంక్షన్ వరకు నిర్వహించారు. ఈ ర్యాలీకి ముఖ్యఅతిథిగా విసి ప్రొ.ఎస్.రామకృష్ణారావు విచ్చేగా, రెక్టార్ ప్రొ.కె.పూర్ణానందం, రిజిస్ట్రార్ ప్రొ.వివి.సుబ్బారావు, డిఎ ప్రొ.రామలింగరాజు ప్రిన్సిపాల్ ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు ముందుండి నడిపి ంచారు. ఈ నేపథ్యంలో ఉపకులపతి ప్రొ.రామ కృష్ణారావు మాట్లాడుతూ సమాజం ఆడపిల్లకు రక్షణ కవచంలో ఏర్పడి ఆపదలో ఉన్నప్పుడు చేయూతనివ్వాలని ఆపదలో ఉన్నప్పుడు వారిని వారే రక్షించుకునేలా స్వీయరక్షణపై శిక్షణ ఇచ్చేలా విద్యా సంస్థలు చర్యలు తీసుకోవాలని సూచించారు. పురుషులు, బాలురు స్త్రీలను, బాలికలను చిన్నచూపు చూడటం, వారిపై ఉన్న దృక్పథాన్ని మార్చుకోవాలని, బాధితులకు మానసిక ధైర్యాన్ని నూరిపోసి అకృత్యాలకు పాల్పడే వారి పట్ల కఠినమైన శిక్షలు పడేలా ప్రభుత్వం త్వరితంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రిజిస్ట్రార్ ప్రొ.వివి. సుబ్బారావు మాట్లాడుతూ బాలికలు, స్త్రీల పట్ల గౌరవ మర్యాదలు కలిగి ఉండాలని కోరారు. ప్రిన్సిపాల్ ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు మాట్లాడుతూ భవిష్యత్తులో ఇటువంటి హేయమైన ఘటనలు జరుగకుండా, విద్యార్థులకు అవగాహన కల్పించి, మార్గదర్శకాలను రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, ప్రోగ్రాం డైరెక్టర్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థులు పాల్గొని నినాదాలతో అవగాహన కల్పిస్తూ ర్యాలీను నిర్వహించారు.